తీరని రుణం... రైతుల రణం

అధికారులకు రుణమాఫీ సెగ

- రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ జిల్లాల రైతుల ఆగ్రహం
- రుణమాఫీ చేయాలని వినతులు
- అందరికీ మాఫీ చేస్తామంటూ సర్దిచెప్పిన అధికారులు
- 2 లక్షలకుపైగా ఉన్న రుణం చెల్లించేందుకు ప్రత్యేక షెడ్యూల్
- వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ): వ్యవసాయ శాఖ అధికారులకు రుణ మాఫీ సెగ తగిలింది. మంగళవారం వ్యవ సాయ శాఖ ఉన్నతాధికారులు నిర్వహించిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రుణమాఫీపై అధికారులను రైతులు నిలదీశారు. రుణమా ఫీలో అనేక సమస్యలు ఉన్నాయని, అర్హత ఉన్నా తమకు రుణమాఫీ కాలేదంటూ రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఎనిమిది జిల్లాల రైతులు రుణ మాఫీ సమస్యలను అధికారుల ముందు ఏక రువు పెట్టారు. ఖమ్మం, నిజామాబాద్, నాగర్ కర్నూల్, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, కామా రెడ్డి, వరంగల్ జిల్లాల నుంచి భారీగా ఫిర్యా దులు అందడం గమ నార్హం. ఈ నేప థ్యంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్‌రావు, డైరెక్టర్ గోపి రైతులకు సర్దిచె ప్పారు. రైతులు లేవనెత్తిన పలు ఫిర్యాదులపై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు మాట్లా డుతూ.. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ నిర్ధార ణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన విధి విధానాలను జారీ చేస్తుందని తెలిపారు. కుటుంబ రుణం రూ.2 లక్షలకుపైగా ఉన్నవారికి సంబంధించి పై రుణం బ్యాంకుల్లో చెల్లించేందుకు ప్రత్యేక షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. ప్రతి మండలంలో రుణమాఫీ ఫిర్యాదుల స్వీకరణకు నోడల్ అధికారులను నియమించాలని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఫిర్యాదులు తీసుకోవా లని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు.

ఉత్తమన్నా... ప్రెస్‌మీట్ పెట్టన్నా!

రుణమాఫీ రగడపై సీఎం రేవంత్ వేడుకోలు

- గొడవను సద్దుమణిగించేలా మంత్రులతో మీడియా సమావేశం పెట్టాలని నిర్ణయం
- ప్రెస్‌మీట్ పెట్టేందుకు తుమ్మల నిరాకరణ
- సీఎం విన్నపంతో సరేనన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ): రుణమాఫీపై జరుగుతున్న రగడను సద్దుమణిగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నానా తంటాలు పడుతున్నట్టు తెలిసింది. కనీసం మంత్రులతోనైనా మీడియా సమావేశం పెట్టించి డ్యామేజ్ కంట్రోల్ చేసేందుకు ప్రయ త్నించినట్టు సమాచారం. ఇటీవల ఒక సంద ర్భంలో సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారి మధ్య ఆసక్తికర సంభాషణ జరిగినట్టు తెలిసింది. రుణ మాఫీపై ప్రజల్లో వ్యతి రేకత వ్యక్తమవుతున్న దని, దీనిని నిలువ రించేందుకు మంత్రు లతో మీడియా సమా వేశం ఏర్పాటుకు గురించి చర్చించినట్టు సమాచారం. సీఎం తోపాటు మంత్రి శ్రీధర్‌బాబు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మీడియా సమావేశం నిర్వహించాలని కోరగా మంత్రి నిరాకరించినట్టు సమాచారం. ఇప్పటికే మీడియా సమావేశం నిర్వహించానని, మళ్లీ సమావేశం పెట్టాల్సిన అవసరం లేదని తోసిపు చ్చినట్టు తెలిసింది. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి అక్కడే ఉన్నత ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఉద్దేశించి.. 'ఉత్తమన్నా.. మీరన్నా ప్రెస్‌మీట్ పెట్టండి' అని కోరినట్టు తెలిసింది. ఇందుకు అంగీకరించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మరో మంత్రి జూపల్లి కృష్ణా రావుతో కలిసి సోమవారం మీడియా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుణ మాఫీ పూర్తికాలేదని, ఇంకా 9.14 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయాల్సి ఉన్నదని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

రుణమాఫీ ఫిర్యాదులు 'లక్ష'!

- మంత్రి చెప్పిన లెక్కే 80 వేలు
- 'లెక్క'లోకి రాని ఫిర్యాదులు మరెన్నో
- 8 వేలు మాత్రమే పరిష్కారం
- 22 వేల మంది రైతుల ఖాతాల్లోంచి రుణమాఫీ రివర్స్
- ఫిర్యాదులపై పట్టించుకోని వ్యవసాయ శాఖ డైరెక్టరేట్
- క్షేత్రస్థాయిలో అధికారులపైనే పరిష్కార భారం

హైదరాబాద్, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రైతు రుణమాఫీ సమ స్యల సుడిగుండాన్ని తలపిస్తున్నది. అర్హతలున్నప్ప టికీ తమకు రుణమాఫీ కాలేదంటూ రైతుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. నాలుగు రోజుల క్రితం వరకు 80 వేల ఫిర్యాదులు అందినట్టు వ్యవ సాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిం చారు. ఇప్పుడు వీటి సంఖ్య లక్షణంగా లక్షకు చేరి నట్టు తెలిసింది. ఇవి అధికారికంగా ఇచ్చిన ఫిర్యా దులు మాత్రమే. క్షేత్రస్థాయిలో ఏఈవోలకు, ఇతర అధికారులకు రైతులు పెట్టుకొన్న ఫిర్యాదుల సంఖ్య ఇందుకు రెట్టింపు ఉంటుందని అధికారులే చెప్తు న్నారు. ఇవన్నీ అధికారిక 'లెక్క'లోకి రావడం లేదు. రుణమాఫీ ప్రారంభమైంది మొదలు.. రైతులు ఏఈ వోలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. తమకు రుణమాఫీ కాలేదని, సమస్య పరిష్కరించాలంటూ ప్రతి అధికారికీ మొర పెట్టుకుంటున్నా.. రైతుల మొర అరణ్య రోదనే అవుతున్నదనే విమర్శలు వ్యక్త మవుతున్నాయి. స్వీకరించిన, పరిష్కరించిన ఫిర్యా దుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నది.

ఫిర్యాదులు లక్ష.. పరిష్కారం 8 వేలు

వివిధ బ్యాంకుల్లో నెలకొన్న సాంకేతిక సమస్యల కారణంగా 80 వేల ఖాతాలకు సంబంధించిన వివ రాలను తెప్పించుకున్నట్టు మంత్రి తుమ్మల వెల్లడిం చారు. ఇందులో ఆధార్ నంబర్ ఇవ్వకపోవడం, సరిగ్గా లేకపోవడం, రుణాల మంజూరు తేదీలో తప్పులు ఇలా అనేక కారణాలు ఉన్నాయని వివరిం చారు. 80 వేల ఖాతాలకు సంబంధించిన సమ స్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. మొదటి రెండు విడతల్లో తప్పులు దొర్లిన 7,925 ఖాతాల సమస్యలను మాత్రమే పరిష్కరిం చినట్టు మంత్రి తెలపడం గమనార్హం. ఆయా ఖాతా లకు రూ.44.95 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. అధికారికంగా 80 వేల ఖాతాల్లో సమస్యలు ఉంటే, ప్రభుత్వం పరిష్కరించింది 8 వేలు మాత్రమే. నెల రోజుల్లో 8 వేల ఖాతాల సమస్యలను మాత్రమే పరిష్కరించగా మిగిలిన 72 వేల ఖాతాల సమస్య లను పరిష్కరించేందుకు ఎన్ని నెలల సమయం తీసుకుంటారోననే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 22 వేల ఖాతాల్లో జమైన రుణమాఫీ డబ్బు రివర్స్ వచ్చి నట్టు తెలిపారు. రైతుల ఖాతాల్లో జమైన పైసలు.. తిరిగి ప్రభుత్వ ఖాతాల్లోకి వెళ్లడం గమనార్హం.

ఫిర్యాదులకు పరిష్కారమెక్కడ?

రుణమాఫీ కాని వారు అధికారులకు ఫిర్యాదు చేయాలని, పరిష్కరిస్తామని ప్రభుత్వం చెప్తున్నది. కానీ, వాటికి పరిష్కారం ఎప్పుడు, ఎక్కడ అనే ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. రుణమాఫీ ఫిర్యాదులకు సంబంధించి వ్యవసాయ శాఖ డైరెక్టరే ట్‌లో ప్రత్యేకంగా ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని ఉన్నతాధికారి ఒకరు స్పష్టంచేశారు. మొత్తం క్షేత్రస్థా యిలోనే పరిష్కరిస్తున్నారని తెలిపారు. దీంతో వ్యవ సాయ శాఖ ఉన్నతాధికారుల జోక్యం లేకుండా సమస్యల పరిష్కారం జరుగుతుందా? అనే సందే హాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వ్యవ సాయ శాఖ రైతుల ఫిర్యాదులను పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫిర్యాదుల భారాన్ని మొత్తం క్షేత్రస్థాయి అధికారులకు అప్ప గిస్తే.. సమస్యల పరిష్కారం ఏ మేరకు అవుతుందనే సందేహం వ్యక్తమవుతున్నది. ఫిర్యాదు చేసిన రైతులు తమ సమస్య పరిష్కారమైందా? అంటూ క్షేత్రస్థాయి అధికారులను ఆరా తీస్తున్నారు. ఎక్కడి సమస్య అక్కడే ఉన్నదంటూ అధికారులు చెప్తున్న సమాధానంతో రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తమ ఫిర్యాదును పరిష్కరిస్తారా? లేదా? తమకు రుణమాఫీ అవుతుందా? లేదా? అంటూ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

రుణమాఫీపై ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం

రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం

భీమదేవరపల్లి, ఆగస్టు 20: రుణమాఫీపై ప్రతిప క్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండి పడ్డారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలం కొత్తకొండలో ఆయన మీడి యాతో మాట్లాడారు. రాష్ట్రంలో 69 లక్షల మంది రైతుల్లో 70 శాతం వరకు రుణాలు తీసుకున్న వాళ్లే ఉంటారని తెలిపారు. రుణాలు తీసుకోని వాళ్లకు కూడా రుణమాఫీ కాలేదని ప్రతిపక్షాలు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. రుణమా ఫీపై బండి సంజయ్, కేటీ ఆర్, హరీశ్‌రావు కూడబ లుక్కుని మాట్లాడుతున్నా రని చెప్పారు. కేంద్రం నుంచి రైతులకు ఏం జేసిండ్రో బీజేపీ నేతలు చెప్పాలని, జవాబు చెప్పి నంకనే తమను అడగాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ ఎన్ని దఫాల్లో చేసిందో ప్రజ లకు తెలుసని పేర్కొన్నారు. రూ.లక్ష, లక్షన్నర వరకు రుణమాఫీ చేశామని, రెండు లక్షలకుపైగా ఉన్నవా ళ్లకు కూడా మాఫీ చేసేందుకు యోచిస్తున్నామని తెలి పారు. అర్హత ఉండి రుణమాఫీ పొందని రైతుల కోసం గ్రీవెన్స్ ఏర్పాటు చేశామని, రుణమాఫీ రాని రైతులు రైతు వేదికల్లో వ్యవసాయాధికారులను సంప్రదించాలని కోరారు.

రుణమాఫీపై కాంగ్రెస్ బేవార్స్ డ్రామా

- పిడికెడు మందికే మాఫీ.. లక్షల మంది రైతులకు కాలే
- రుణమాఫీపై ప్రభుత్వం అబద్ధపు ప్రచారం : ఎమ్మెల్సీ దేశపతి
- బీఆర్ఎస్‌కు రాజీనామాలు కొత్త కాదు : దేవీప్రసాద్
- మైనంపల్లికి, సిద్దిపేటకు ఏం సంబంధం: ఎర్రోళ్ల శ్రీనివాస్
- మోసపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ : పద్మాదేవేందర్‌రెడ్డి
- సంపూర్ణ రుణమాఫీ కోసం సిద్దిపేటలో కార్యాచరణ సమావేశం

సిద్దిపేటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంపూర్ణ రుణమాఫీ కార్యాచరణ సమావేశంలో మాట్లాడుతున్న సిద్దిపేటలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్

సిద్దిపేట ప్రతినిధి/ సిద్దిపేట, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ) : రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన డ్రామా బేవార్స్ అని, పిడికెడు మందికే రుణమాఫీ అయిందని, లక్షల మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఎమ్మెల్సీ దేశ పతి శ్రీనివాస్ చెప్పారు. రైతులకు సంపూర్ణ రుణ మాఫీ సాధన కోసం సిద్దిపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కార్యాచరణ సమా వేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేం దర్‌రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతా ప్‌రెడ్డి, దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో కలిసి దేశ పతి మాట్లాడారు. రుణమాఫీ అయిపోయిందని ముఖ్యమంత్రి చెబుతుంటే.. ఇంకా పూరి కాలేదని మంత్రులు ఉత్తమ్, పొంగులేటి చెబుతున్నారని, ఎమ్మెల్సీ కోదండరాం కూడా పాక్షికంగానే రుణ మాఫీ జరిగిందని చెబుతున్నారని తెలిపారు. దేవుళ్ల మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానన్న రేవంత్‌రెడ్డి, నోరు ప్రక్షాళన చేసుకోవాలని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, సంపూర్ణ రుణమాఫీ చేస్తేనే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాల్ విసి రితే పారిపోయి నేడు పాక్షికంగా రుణమాఫీ చేసి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు.

ప్రభుత్వాన్ని నిలదీస్తాం : దేవీప్రసాద్

హరీశ్‌ను రాజీనామా చేయాలనే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదని దేవీప్రసాద్ అన్నారు. పదవులకు రాజీనామాలు చేసుడు బీఆర్ఎస్‌కు కొత్తకాదని స్పష్టంచేశారు. ప్రభుత్వం హామీలు అమలు చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా నిలదీస్తామని చెప్పారు. హామీలు అమలు చేయాలని కోరితే ఎదురు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నట్టు చెప్పారు. మైనంపల్లి సిద్దిపేట పర్యటన గురించి మాట్లాడడం ఇష్టం లేదని చెప్పారు.

మైనంపల్లికి సిద్దిపేటలో ఆధార్‌కార్డున్నదా? : ఎర్రోళ్ల శ్రీనివాస్

మైనంపల్లిని ప్రజలు రాజకీయాల నుంచి ఎప్పుడో తిరస్కరించారని, మెదక్‌లో పద్మాదేవేంద ర్‌రెడ్డి చేతిలో, మల్కాజిగిరిలో ఓడిపోయిన చరిత్ర ఆయనదని మైనంపల్లికి, సిద్దిపేటకు ఏం సంబంధ మని ఎర్రోళ్ల శ్రీనివాస్ నిలదీశారు. హరీశ్‌ను రాజీ నామా చేయాలని మైనంపల్లి అడగడం సిగ్గు చేటని, మైనంపల్లికి సిద్దిపేటలో ఆధార్ కార్డు ఉన్నదా అని ప్రశ్నించారు. 'నీకు దమ్ము, ధైర్యం ఉంటే నీ కొడుకు రోహిత్‌ను మెదక్‌లో రాజీనామా చేయించి.. మళ్లీ గెలిపించు' అని సవాల్ చేశారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూ ఫొటోలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నట్టే తెలంగాణను తెచ్చిన మహానీయుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఫొటోలు ఉండడం కూడా అంతే అవసరమని చెప్పారు.

అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ : మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

మోసపూరిత వాగ్దానాలు, అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, ఎనిమిది నెలల్లో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేం దర్‌రెడ్డి విమర్శించారు. హరీశ్‌రావు ఒత్తిడి వల్లే ప్రభుత్వ ఈ మాత్రం రుణమాఫీ చేసిందని గుర్తుచే శారు. మహిళలకు రూ.2500 మహాలక్ష్మి స్కీమ్ ఇస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తడం లేదని జిల్లాలకు రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని, కనీసం పారి శుద్ధ్యం కోసం సమీక్షలు చేసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు.

సిద్దిపేటలో రోజంతా టెన్షన్

సిద్దిపేటలో మంగళవారం రోజంతా టెన్షన్ వాతావరణం నెలకొన్నది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ సమావేశాలు, ర్యాలీలతో పట్ట ణంలో పొలిటికల్ హీట్ పుట్టింది. రుణమాఫీ విషయంలో రాజీనామలపై పోటాపోటీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, రాజీనామాల డిమాండ్‌ల నేపథ్యంలో మూడు రోజుల కిందట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ దాడి చేసిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటాపోటీ సమావేశాలు నిర్వహిస్తు న్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ సంపూర్ణ రుణమాఫీ కోసం కార్యకర్తలతో సమావేశం నిర్వహించింది. అటు కాంగ్రెస్ నాయకులు రుణమాఫీ అభినందన ర్యాలీతో పాటు రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలను మైనంపలి హన్మంతరావు నేతృత్వంలో ఏర్పాటు చేసుకు న్నారు. రెండు సమావేశాలు ఒకే రోజు ఉండ డంతో ఏం జరుగుతుందోనని పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

గుడిపేట రైతు వేదికలో అధికారులతో మాట్లాడుతున్న రైతులు

ముల్కల్లలో ముప్పైశాతమే మాఫీ

- రైతులను నిండామునించిన కాంగ్రెస్ సర్కార్
- బ్యాంకులు, రైతు వేదికల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- మంచిర్యాల నియోజకవర్గంలో రుణమాఫీ కష్టాలు

మంచిర్యాల, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తా మని ప్రకటించిన కాంగ్రెస్ సర్కార్ ఆచరణలో చేతు లెత్తేసింది. 30శాతం మందికే రుణమాఫీ చేసి మిగి లిన వారికి టోపీ పెట్టింది. మాఫీ కోసం ఆశగా చూసిన రైతాంగానికి బ్యాంకుల్లో చీత్కారాలే ఎదు రయ్యాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నియోజకవర్గంలోని గ్రామాలను 'నమస్తే తెలంగాణ' బృందం మంగళ వారం సందర్శించింది. మంచిర్యాల నియోజకవ ర్గంలోని ముల్కల్లలో(ముల్కల్ల+పోచంపాడు శివారు కలుపుకొని) 1040 మంది రైతులు ఉన్నారు. తొలి విడుతలో 165 మందికి, రెండో విడుతలో 60 మందికి మాఫీ అయ్యింది. మూడో విడుతలో ఎంత మందికి అయ్యిందో ఎవరికీ తెలి యదు. మూడు విడుతల్లో కలిపి 300 మందికి కూడా రుణమాఫీ కాలేదని స్పష్టం చేసిండ్రు. ఈ లెక్కన గ్రామంలో 30 శాతం మందికే రుణమాఫీ అయ్యింది. చాలా మంది రైతులు ముల్కల్ల గ్రామీణ బ్యాంక్ దగ్గర, రైతు వేదిక దగ్గర కనిపిం చిండ్రు. బ్యాంకు దగ్గరున్న రైతులను ప్రశ్నిస్తే 'మిత్తి పైసలు కట్టేందుకు వచ్చినం' అన్నరు. గుడిపేట రైతు వేదిక దగ్గర అధికారుల కోసం రైతులు వచ్చా రని తెలుసుకొని వెళ్లగా అక్కడ అదే పరిస్థితి. 'మాఫీ కాలేదు.. 30వ తేదీ దాకా ఆగమన్నరు. గవర్న మెంట్ నుంచి ఆదేశాలు అచ్చినంక మిత్తి కట్టుడా.. మొత్తమే మాఫీ చేసుడా తెలుస్తది' అని రైతులు చెప్పారు. బ్యాంక్‌కు వెళ్లి మిత్తి కట్టి రైతు వేదిక దగ్గ రకు వచ్చిన రైతుల ముఖాలు తెల్లబోయాయి. మని షికో సమాధానం చెప్పి గందరగోళం చేసుడు ఏందంటూ మండిపడ్డారు. వ్యవసాయ పనులు వదులుకొని బ్యాంకులు, అధికారుల చుట్టూ తిరు గుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

రేషన్‌కార్డు లేకపోతే రైతును కాదా ?

రూ. 2 లక్షలు దాటిందని మాఫీ కాలేదు. రూ.16 వేలు మిత్తి కడితే సెప్టెంబర్ 30 వరకు అయితదన్నారు. ఆ మిత్తి పైసలు బ్యాంక్‌లో కట్టేసిన. రేషన్‌కార్డు లేదని ల్యాండ్ పేపర్, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరా క్స్‌లన్నీ తీసుకొని రమ్మని సార్లు చెప్పిండ్రు. కేసీఆర్ సర్కారు రుణమాఫీ చేసినప్పుడు ఇవ్వేమి అడగ లేదు. సీదా రూ.60వేలు మాఫీ అయినయ్. ఈసారి గిన్ని చిక్కులు పెట్టిండ్రు. రేషన్‌కార్డు లేకపోతే రైతును కాదా ? రుణమాఫీ కాదా ? - బేర ప్రభాకర్, ముల్కల్ల

రుణమాఫీ చేస్తారో ? లేదో ?

పోయినేడాది కేసీఆర్ సర్కారు రూ.లక్ష రుణమాఫీ చేసింది. అది రెన్యూవల్ చేసి రూ.2 లక్షలు తీసుకున్న. రేష న్‌కార్డు ఉన్నది. గ్రామీణ బ్యాంక్ ముందే మా ఇల్లు. రెండు లక్షలకు రూ.15 వేలు మిత్తి అయ్యింది. బ్యాంక్‌లో రూ. 15 వేలు కట్టి అగ్రికల్చర్ ఆఫీసర్ దగ్గరికిపోతా. రుణమాఫీ చేస్తరో చేయరో తెల్వదు. మా ప్రయత్నమైతే చేస్తున్నాం.

- బోయిని మహేశ్, ముల్కల్ల

తిరగలేక యాప్టకస్తుంది

మాది ముల్కల్ల పక్కనే ఉన్న పెద్దంపేట. నా పేరున రూ.1.10లక్షలు, నా భార్య పేరుమీద రూ.లక్ష లోన్ తీసుకున్నా. రూ.రెండు లక్షలు మాఫీ చేస్తారంటే మిగి లిన డబ్బులు, మిత్తితో కడతామని అధికారులకు చెప్పినం. మమ్ములను 30వతేదీ దాకా ఆగమన్నారు. నాతో పాటు వచ్చినోళ్లు కట్టారంట కదా.. నేను కూడా కడతా అంటే తొందరెందుకు పెద్దాయన అంటున్నరు. ఆ మాఫీ ఏమో కానీ తిరగలేక యాప్టకు వస్తాంది.

- అల్లంల పవ్వయ్య, శంకరమ్మ, పెద్దంపేట

రైతులకు చేరింది 7,500 కోట్లే: భట్టి

మొదటిపేజీ తరువాయి...

ఇవ్వడంలో బ్యాంకర్లు మానవీయ కోణంలో ఆలో చించాలని కోరారు. మంగళవారం ప్రగతిభవన్‌లో నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రైతు రుణాల విషయంలో బ్యాంకర్లు లెక్కలతో కాదు, ఆత్మతో వ్యవహరించాలని సూచిం చారు. తమ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను వేగంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలి పారు. రుణమాఫీ, రైతుభరోసా ద్వారా పెట్టుబడి సాయం అందించడంతోపాటు భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయిస్తున్నట్టు వెల్లడించారు. వ్యవసాయంతోపాటు పారిశ్రామిక రంగాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా పరిగణిస్తున్నదని, ఇన్నోవేటివ్ పాలసీలతో ముందుకు వెళ్తున్నదని వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అమెరికా, కొరియా దేశాల్లో పర్యటించి రూ.36 వేల కోట్ల విలువైన ఎంవోయూలు కుదుర్చు కున్నారని తెలిపారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి లభిస్తుందని, వీరికి విరి విగా రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని బ్యాంకర్లకు సూచించారు. ఇందిరా మహిళాశక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాలకు రూ.లక్ష కోట్లు వడ్డీ లేని రుణాల రూపంలో ఇవ్వనున్నామని, వారికి సహకరించాలని కోరారు. రాష్ట్రంలో ఆయిల్‌పాం సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని చెప్పారు. రాబోయే త్రైమాసికంలో నిర్దేశించిన రుణ ప్రణాళికను అధిగమించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కష్టకాలంలో కూడా ప్రభుత్వం రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తూ రూ.18 వేల కోట్లు ఇప్పటికే విడుదల చేసిందని గుర్తుచేశారు. కింది స్థాయిలో పనిచేసే బ్రాంచ్ మేనే జర్లు రుణ ఖాతాలో తప్పులు సరిదిద్ది రైతులకు మేలు చేయాలని కోరారు. బ్యాంకర్లు బాధ్యతగా వ్యవహ రించి రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణం చేయా లని సూచించారు. అంకెలు చదువుకొని మూడు నెల లకోసారి మీటింగ్‌లు పెట్టడం వల్ల, బ్యాంకర్ల సదస్సు నిర్వహణకు అర్థంలేదని చెప్పారు.

లోకం పోకడ



'నమస్తే కథనం'పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్‌లో చేసిన ట్యాగ్

ముక్రా(కే)కు రుణమాఫీ చేయాలి

'నమస్తే' కథనాన్ని ప్రభుత్వానికి ట్యాగ్ చేసిన హరీశ్‌రావు

ఆదిలాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): రూ.2 లక్షల రుణమాఫీ రైతులకు అందకపోవడంపై మంగళ వారం 'నమస్తే తెలంగాణ' ఆదిలాబాద్ జిల్లా సంచికలో వచ్చిన కథనానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎక్స్‌లో స్పందించారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా(కే)లో 22 శాతం రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించడంపై 'నమస్తే'లో కథనం ప్రచురితమైంది. బీఆర్ఎస్ పాలనలో ఆదర్శంగా నిలిచిన ముక్రా(కే).. కాంగ్రెస్ ప్రభుత్వంలో అధ్వానంగా మారిం దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా కండ్లు తెరిచి రైతు లకు రుణమాఫీ వర్తింపజేయాలని సీఎంవోతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ట్యాగ్ చేశారు.

అణిచివేత దుర్మార్గం: శశిధర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో రుణమాఫీ కాలేదని శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ నేత, మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు. పోలీ సుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు.

మాఫీ పూర్తి కాకుంటే పోరాటమే: కూనంనేని

హుజూరాబాద్ ట